
నమస్తే తెలంగాణ
వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 30.5°
కనిష్ఠం 18.9°

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

టీఆర్ఎస్‌లోకి యువ కెరటాలు



నిరంజన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన వనపర్తి పట్టణం, చిట్యాల, జంగమాయపల్లి, బలిజపల్లి యువకులు

16

తుది దశలో.. రికార్డుల ప్రక్షాళన

14

భూ రికార్డుల ప్రక్షాళనలో తుది దశకు చేరుకుంది. గ్రామాల వారీగా ప్రక్షాళనను ముగించిన అధికారులు ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సమాచారాన్ని నమోదు చేస్తున్నారు. 14 మండలాల వారీగాను ఈ ప్రక్రియ జోరుగా సాగుతుంది. ఇప్పటికే 5 నుంచి 8 గ్రామాలలోపు కంప్యూటర్లలో వివరాలను నమోదు చేసే పనులు కొలిక్కి వచ్చాయి. ఇంకాను మిగిలిన పనులను మరో వారం రోజుల్లో పూర్తి చేసేందుకు ఆయా గ్రామాల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయాల్లో కుస్తీ పడుతున్నారు. అస్తవ్యస్త భూ రికార్డుల వ్యవస్థ నుంచి రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ప్రక్షాళన చేయాలని పూనుకున్న సంగతి విదితమే.

–వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి

- 54 అంశాల వారీగా సర్వే పూర్తి..
- గ్రామ పంచాయతీల్లో జాబితాల ఏర్పాటుకు సిద్ధం
- తప్పులుంటే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలి
- మరో వారం రోజుల్లో పూర్తి కానున్న ఆన్‌లైన్ ఎంట్రీలు
- సరిచూసుకునేందుకు మరో అవకాశం
- రైతులకు త్వరలో కొత్త పాస్‌బుక్‌లు



ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలి

- ప్రతి కుటుంబ ఆరోగ్యానికి దోహదపడాలి
- పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లాలో నాలుగు నెలల్లో 17వేల నిర్మాణాలు పూర్తి
- చెత్తబుట్టలను కేవలం చెత్తకోసమే వినియోగించాలి
- కలెక్టర్ శ్వేతామహంతి
- పెబ్బేరు పంచాయతీలో తడి, పొడి చెత్తబుట్టల పంపిణీ

వివరాలు 16లో..





విద్యార్థినులకు హెల్త్ కిట్‌లను అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

రేపటి ప్రపంచాన్ని నిర్దేశించే మేధావులు కావాలి

- రాష్ట్రంలో బాలికల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ
- నూతన సంవత్సర కానుకగా విద్యార్థినులకు పౌష్టికాహారం
- విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో హెల్త్ కిట్లు పంపిణీ
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

16

పదికి.. పదును

- మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉపాధ్యాయులు
- జిల్లా వ్యాప్తంగా 184 పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు
- పరీక్ష రాయనున్న 7800 మంది విద్యార్థులు
- రాష్ట్రంలోనే మొదటి పదిస్థానాల్లో జిల్లాను నిలిపేందుకు కృషి

09

NEET MODEL PAPER



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

I	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing CO_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O_2 & CO_2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
b) Inferior Vena Cava	q) Carries oxygenated blood from lungs
c) Pulmonary Artery	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood


A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

రేపటి ప్రపంచాన్ని నిర్దేశించే

మేధావులు కావాలి

- ప్రజల అవసరాలను ఎరిగిన మనసున్న సీఎం కేసీఆర్
- రాష్ట్రంలో బాలికల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ
- నూతన సంవత్సర కానుకగా విద్యార్థినులకు పౌష్టికాహారం
- విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో హెల్త్ కిట్లు పంపిణీ
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

వనపర్తి రూరల్ : దేశంలోనే తెలంగాణ విద్యార్థులు రేపటి ప్రపంచాన్ని నిర్దేశించే మేధావులుగా తీర్చేద్దిదే విధంగా విద్య బోధనలో మన ముఖ్యమంత్రి పలు సంస్కరణలు చేపట్టారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ శివారులోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులకు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న హెల్త్ కిట్స్‌ను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే విద్యార్థినుల ఆరోగ్య భద్రత కోసం ఏ రాష్ట్రంలో చేపట్టాని కార్యక్రమాన్ని మన సీఎం కేసీఆర్ చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని కస్తూర్బా విద్యాలయలోని పేద బలహీన వర్గాల వారికి చెందిన బాలికల చదువుతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులు మేరుగు పర్చాలన్న లక్ష్యంతో బాలికలకు కావాల్సిన రోజు వారిగా కావాల్సిన 15 రకాల నిత్యవసర వస్తువులను గుర్తించి అందులో ఒక దువ్వెన, పేస్టు, పౌడర్, షాంపో, స్నానపు సబ్బు, బట్టల సబ్బు, టంగ్‌క్లీనర్, రిబ్బన్లు, బొట్టు బిళ్లలు, హెయిర్‌బ్యాండ్స్, శానిటింగ్ ప్యాడ్స్, కొబ్బరి నూనె, హ్యాండ్ వాష్ లిక్విడ్, టూత్‌బ్రష్, మస్కిటో కాయిల్స్‌ను బ్యాగ్‌లో ఏర్పాటు చేయడం జరిగింద ని తెలిపారు. అలాగే విద్యార్థినులకు బలమైన ఆహారం అందిచాలన్న విషయంతో కస్తూర్బా విద్యాలయంలో ఈ నూతన సంవత్సరం నుంచి చికెన్‌తో పాటు వారంలో మటన్‌తో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేద బలహీన వర్గల వారికి కూడా కార్పొరేట్ విద్యను ఉచితంగా నాణ్యవంతంగా అందించేందుకు గత ఏడాది ఒకే సారిగా బాలురకు, బాలికలకు కలిపి 500పైగా రెసిడెన్సియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఒక్క మన తెలంగాణ రాష్ట్రనిదేనని అన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతి ఒక్కరూ గర్వించేలా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను చేపట్టుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిలకు జిల్లా ప్రజల, విద్యార్థినుల తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థినులతో మాట్లాడుతూ బోధనలో ఇబ్బందికరమైన సబ్జెక్టుల గుర్చి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఎంపీపీ శంకర్‌నాయక్, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటులో, రైతులకు సాగు నీరు అందిచడంలో, జిల్లా అభివృద్ధిలో నిరంజన్‌రెడ్డి కృషి ఎంతోవుందని అన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యాలయ జీసీడీవో వసంతలక్ష్మి, ప్రిన్సిపాల్ లోహితలు బోకేలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బి.లక్ష్మయ్య, వార్డు కౌన్సిలర్స్ గట్టు యాదవ్, శ్రీధర్, గొర్రెల సంఘం సొసైటీ చైర్మన్ కురుమూర్తి యాదవ్, యోగానందరెడ్డి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, న్యాయవాది చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

విద్యార్థిని, ఉపాధ్యాయుడిని అభినందించిన కలెక్టర్


అభినందిస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి విద్యావిభాగం : దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని గాయత్రిని, ఉపాధ్యాయుడు అరవింద్‌ను గురువారం రాత్రి కలెక్టర్ శ్వేతా మహంతి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం భాస్కర్, పీఏఎంవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గాయత్రి, మార్గదర్శకుడు, సైన్స్ ఉపాధ్యాయుడు అరవింద్ ప్రకాష్‌ను జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రయోగాలు దోహదపడుతాయని, సృజనాత్మక కలిగిన వారే దేశానికి అవసరమని కలెక్టర్ చెప్పినట్లు తెలిపారు. సమాజానికి ఉపయోగపడేలా ఆదర్శంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. అందుకు పాఠశాల సిబ్బందిని, చైర్మన్ స్వామిలు కృషి చేసినందుకు కలెక్టర్ అభినందించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శివయ్య, ప్రకాష్‌రెడ్డి, భగవంతు, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఫిర్యాదుల విభాగాన్ని ప్రారంభించిన కలెక్టర్

- తహసీల్దార్ శ్రీనివాసులుకు అభినందనలు



ఫిర్యాదుల విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి

పెబ్బేరు రూరల్ : కలెక్టర్ శ్వేతామహంతి గురువారం పెబ్బేరు తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. ఫిర్యాదు దారుల సౌకర్యం కోసం తహసీల్దార్ ఎన్.శ్రీనివాసులు ఏర్పాటు చేసిన 'మే ఐ హెల్ప్ యూ' (నేను మీకు సహాయపడగలను) కౌంటరును ప్రారంభించారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ విభాగం పట్ల తహసీల్దార్ ఎన్.శ్రీనివాసులును కలెక్టర్ అభినందించారు. కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే వారందరికీ ఉపయోగపడే విధంగా దీన్ని తీర్చిదిద్దినట్లు తహసీల్దార్ చెప్పారు. ఎటువంటి ఫిర్యాదునైనా స్వీకరించి సంబంధిత సెక్షన్ పంపడం, నిరక్షరాస్యులకు స్వయంగా దరఖాస్తులు రాయడం, సిబ్బంది సమాచారం అందుబాటులో ఉంచడం విభాగం పని అని ఆయన వివరించారు. సావధానంగా విన్న కలెక్టర్ ప్రతి ఫిర్యాదుదారుడికీ న్యాయం జరుగాలని సూచించారు. అనంతరం ఆమె భూ రికార్డుల ప్రక్షాళన గురించి అడిగి తెలుసుకున్నారు. సర్వేలో జిల్లాలో పెబ్బేరు మూడో స్థానంలో కొనసాగుతున్నదని, త్వరగా కంప్యూటరీకరణ పూర్తిచేయాలని ఆదేశించారు. పలు పహణీలను, భూ దస్త్రాలను కలెక్టరు పరిశీలించారు.

రైతులకు

స్ప్రింక్లర్ల పంపిణీ

గోపాల్‌పేట : రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామ రైతులు సబ్సిడీ స్ప్రింక్లర్ పైపులకు దరఖాస్తు చేసుకోగా పైపులు మంజూరయ్యాయి. మంజూరైన పైపులను గురువారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి గ్రామ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు డ్రిప్పు పరికరాలు ఉచితంగా పొందవచ్చని, బీసీలు 90 శాతం, ఓసీలు 80శాతం సబ్సిడీపై పొందవచ్చన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మూడు అదనపు గదులు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, శంకర్‌ప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, యూత్‌నాయకులు సురేష్ గౌడ్, పర్వతాలు, రాంచందర్, బీరయ్య, మోహిన్, కర్ణాకర్, పాండుగౌడ్, సల్‌రెడ్డి, పులేందర్, గోవర్ధన్‌రెడ్డి, నాగన్నగౌడ్, వజీర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ రికార్డుల కంప్యూటరీకరణ


భూ రికార్డులను కంప్యూటర్‌లో నమోదు చేస్తున్న అధికారులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. గత నెల 31 వరకు సర్వేను పూర్తి చేసిన నేపథ్యంలో జనవరి మొదటి నుంచి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. నాలుగు రోజులుగా భూ రికార్డులన్నింటినీ తహసీల్దార్ జె.కె.మోహన్ నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది సర్వే నివేదికలన్నీ కంప్యూటరీకరణ నిర్వహిస్తున్నారు. ప్రైవేటు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ప్రత్యేక కంప్యూటర్ల సహాయంతో భూ రికార్డుల నవీకరణ నిర్వహిస్తున్నారు. మండలం మొత్తం 17 గ్రామాల పరిధిలో 24,389 సర్వే నంబర్లకు గాను 33, 388-32 ఎకరాల విస్తీర్ణాన్ని భూ ప్రక్షాళనలో సర్వే చేసినట్లు చెప్పారు. రికార్డుల శుద్ధీకరణలో భాగంగా 12, 644 ఖాతాలను పరిశీలించినట్లు, ఇందులో 11, 142 ఖాతాలు సరిగ్గా ఉన్నట్లు 1502 ఖాతాలు సరిగ్గా లేనట్లు తేల్చారు. ఐదు రోజులుగా జరుగుతున్న కంప్యూటరీకరణ పనుల నేపథ్యంలో మరో నాలుగు రోజుల్లో మొత్తం నవీకరణను పూర్తి చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు తదుపరి చర్యలు పాటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయసింహ, ఆర్ఐలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు

ntnews.com ntwanparthy.com

విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచాలి

పాన్‌గల్: విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి సామర్థ్యాలను మెరుగుపరచాలని మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని బండపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపట్టికను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి డ్రాపౌట్ కాకుండా చూడాలని, విధిగా పాఠశాల సమయపాలన పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనలో పాల్గొన్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాస్

ప్రతిభను చాటి..జీవితంలో గెలవాలి

- సైకాలజిస్ట్ శ్రీనివాస్

వీపనగండ్ల: విద్యార్థి దశలోనే విద్యలో ప్రతిభనుచాటి జీవిత పోరాటంలో గెలవాలని సైకాలజిస్ట్ శ్రీనివాస్ అన్నారు. గురువారం వీపనగండ్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించేందుకు విద్యార్థి దశలోనే ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. చక్కని ప్రతిభను చాటి విద్యలో మంచి ప్రావీణ్యతను సంపాదించుకోవాలని వివరించారు. వివిధ రంగాలలో ఆదర్శవంతమైన గొప్ప వ్యక్తుల చరిత్రను తెలుసుకొని లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జంగిరెడ్డి, జీహెచ్‌ఎంలు రమాకాంత్, శైలజ ఉపాధ్యాయులు నరసింహ, గోవిందు, చందు, జ్ఞానేశ్వర్, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



దవాజీపల్లి సీసీ రోడ్డు పనులు చేపడుతున్న దృశ్యం

దవాజీపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పాన్‌గల్: మండలంలోని దవాజీపల్లి గ్రామంలోఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరైన సీసీరోడ్ల నిర్మాణం పనులను సర్పంచు ఠాకూర్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు వెంకటయ్యయాదవ్‌లు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు సీసీరోడ్ల నిర్మాణానికి గాను ఇటీవల గ్రామానికి మొత్తం రూ.30 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 15లక్షల పనులు పూర్తిచేయడం జరిగిందని, మిగతా వాటిని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత కంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇందుకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్యగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

చిన్నంబావి: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అయ్యవారిపల్లి, సోలిపూర్, కాలూరు, చెల్లెపాడు గ్రామాల్లో టీమాస్ బృందం పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీమాస్ జిల్లా నాయకులు బాలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమాస్ కమిటీ సభ్యులు కుమార్, ఆదిలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీమాస్ నాయకులు

బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఆర్‌పీసీ నాయకుడు

శ్రీరంగాపూర్: పూర్తి పనిదినాలు లేక, ఉన్న పనిదినాలలో తగిన కూలీ గిట్టుబాటు కాక కుటుంబ పోషణ భారమై అనారోగ్య సమస్యలతో దుర్భర జీవితాలను గడుపుతున్న తమను ఆదుకోవాలని బీడీ తయారీదారులు కోరారు. ఎమ్ఎస్ఆర్‌పీసీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బీడీ కార్మికుల సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డీ. జబ్బార్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో 60 మంది మహిళలు 40 మంది పురుషులు పాల్గొని వారివారి సమస్యలను కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. సంవత్సర కాలంలో మూడు నెలలు మాత్రమే బీడీ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మిగిలిన రోజుల్లో ఖాలీగా ఉంటున్నామని, బీడీల తయారీపైనే తమ కుటుంబం గడుస్తుందని, పొగాకు వల్ల కిడ్నీ వ్యాధి, క్యాన్సర్ వ్యాధి, ఊపిరితిత్తుల వ్యాధి, కంటి చూపు మందగించడం జరుగుతుందని జిల్లా నాయకుల ఎదుట వాపోయారు. సంవత్సరంలో అన్నిరోజులూ ఉపాధి కల్పించాలని, బీడీ కార్మికుల ఆరోగ్యంపై డాక్టర్లకు పరిశీలించే బాధ్యత ఉన్నా డాక్టర్లు పట్టించుకోవడం లేదని వాపోయారు. తమ బాధలపై ఎమ్ఎస్ఆర్‌పీసీ రాష్ట్ర కమిటీ స్పందించి ఆదుకోవాలని వారు కోరారు. బీడీ కార్మికుల కష్టాలను త్వరలోనే తీరుస్తామని, హెల్త్ చెకప్, పింఛన్, కూలి దినాలతో పాటు కూలీ డబ్బులను కూడా పెంచే ప్రయత్నం చేస్తామని ఎం.డీ. జబ్బార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్ఆర్‌పీసీ జిల్లా అధ్యక్షుడు మునీరొద్దీన్, ఉపాధ్యక్షుడు షకీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా పాల్గొన్నారు.



సబ్సిడీ పైపులు, స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సబ్సిడీ పైపులు, స్ప్రింక్లర్లు పంపిణీ

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల, పుల్గర్‌చర్ల గ్రామాలలో సబ్సిడీతో కూడిన పైపులు, స్ప్రింక్లర్లను గురువారం పంపిణీ చేసినట్లు ఉద్యానశాఖ మండల విస్తీర్ణాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. కల్వరాల గ్రామానికి చెందిన 17మందికి, పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన నలుగురు రైతులకు నాగర్జున కంపనీ, గోదావరి కంపనీలకు సంబంధించిన సబ్సిడీ పైపులు, స్ప్రింక్లర్లను అందజేయడం జరిగిందన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో సబ్సిడీ పైపులు, స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు కూడా అందించడానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, తిరుపతయ్య, పెంటయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వీవోలకు చెక్కుల పంపిణీ

చిన్నంబావి : పంచాయతీరాజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా శుక్రవారం ఉదయం 10 గంటలకు కొల్లాపూర్‌లో బుక్ కీపర్లకు వేతన చెక్కులను అందించనున్నట్లు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరారెడ్డి తెలిపారు. ఒక్కొక్కరికి నెలకు రూ.3వేల చొప్పున రూ. 18వేలు 15 మందికి అందించనున్నట్లు ఆమె తెలిపారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


చిన్నంబావి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం 2018 పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ నదీమ్ అహ్మద్, ఎంఈవో జంగిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలోని అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నత భవిష్యత్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షులు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రాజేందర్, మోహన్, భాస్కర్, సుధాకర్, వెంకటస్వామి, ఆర్ఐ రాజేందర్, వీఆర్వో కృష్ణయ్య, కురుమూర్తిలు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఇంటింటికీ మరుగుదొడ్డి తప్పనిసరి

పాన్‌గల్: సంపూర్ణ పారిశుధ్యాన్ని సాధించేందుకు ఇంటింటికీ మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీటీసీ చెన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి కోరారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్ల ఉపయోగంపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో రూ.12వేలు వెంటనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వాడుకున్న నీటిని రోడ్ల వెంట వదలకుండా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండొచ్చని, మహిళలు ఆత్మగౌరవం కాపాడుకోవచ్చని వివరించారు.



మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న ఎంపీటీసీ చెన్నమ్మ



ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తహసీల్దార్ అలెగ్జాండర్

'దీపం' పథకం కోసం ఇంటింటి సర్వే

పాన్‌గల్: గ్యాస్ కనెక్షన్‌లేని కుటుంబాలను గుర్తించేందుకు మండలంలోని గోప్లాపూర్, అన్నారం గ్రామాలలో గురువారం తహసీల్దార్ అలెగ్జాండర్ ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపం పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు 15రోజుల పాటు రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ తిరిగి సర్వే చేయడం జరుగుతుందన్నారు. మండలంలో 4,198 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్‌లు లేవన్నారు. గ్యాస్ సిలిండర్లు లేని వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. దీపం పథకంలో ఒక సిలిండర్‌పై ప్రభుత్వం రూ1,650 ఖర్చు చేస్తుందని, లబ్ధిదారులు గ్యాస్ రెగ్యులేటర్ పైపు, పాసుపుస్తకం తదితర వాటికి రూ. 1150 చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీశైలం, వీఆర్ఏ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు నిత్య అన్నదానం





ఆత్మకూరు : శివస్వాములకు అన్నదానం చేస్తున్న రవికుమార్‌యాదవ్, మదనాపురం : పూజలు నిర్వహిస్తున్న శివ స్వాములు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పట్టణంలో గురువారం రోజుల పెద్ద ఎత్తున శివ దీక్షను ధరించారు. 41 రోజుల శివదీక్షను ధరించిన దీక్షకారులకు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, ఎంపీటీసీ గాయిత్రి యాదవ్‌లు నిత్య అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం బాలబ్రహ్మేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలోని సన్నిదానంలో మొదటి రోజు భిక్షను ప్రారంభించారు. దంపతులు గాయత్రి రవికుమార్‌యాదవులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కరుణాకర్ దంపతులను ఆశీర్వదించారు. శివదీక్ష మాలధారణ స్వాములు రవికుమార్ దంపతులను అభినందించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో

మదనాపురం : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. గ్రామానికి చెందిన శివ భక్తులు శివమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ స్వామి, శివుడికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావలి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివస్వాములకు మాలాధారణ చేశారు.

శివస్వాముల గురువు కుర్మయ్య స్వామి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేట గ్రామం నుంచి 15-20 మంది స్వాములు శివమాలలు వేసుకుని, 41 రోజు దీక్షలు చేసి ఇరుముడి కట్టుకుని శివరాత్రిరోజున శ్రీశైలానికి బయలుదేరి వెళ్తామన్నారు. శివ మాలలు వేసిన వారిలో కుర్మయ్య, సూరిబాబు, రాములు, కొండన్న, డికే. కుర్మయ్య, మహేష్, బాబుగౌడ్, సత్యనారాయణ, మల్లేష్ పాల్గొన్నారు.

పన్నులు చెల్లిస్తేనే గ్రామాభివృద్ధి



మూత్రశాల, వంటగది నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : గ్రామంలో ప్రతి ఒక్కరూ పంచాయతీ పన్నులు సక్రమంగా చెల్లిస్తేనే పంచాయతీ అభివృద్ధి చెందుతుందని తూంపల్లి సర్పంచ్ నాగమ్మ, కార్యదర్శి నరేష్‌లు పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను, నల్లా పనులను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. పన్నులతోనే గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో ప్రతీఒక్కరూ ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పొందాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మూత్రశాలలు, వంట గది నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ గోవిందరాములు, ఎఫ్ఏ నరేష్, డబ్ల్యూఎంఎస్ శ్రీను, కృష్ణారెడ్డి, అంగన్‌వాడీలు మన్నెమ్మ, బాలేశ్వరి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభ

అమరచింత : పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభ ఏర్పాటు చేశామని సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభకు పట్టణంలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రూ.56లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ పనులు పూర్తి చేశామన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య చేపడుతున్నామని, ఈ గ్రామ సభ ద్వారా ప్రజలు అందించే సలహాలు సూచనలు స్వీకరిస్తామన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత, సరైన సౌకర్యాలు ఏర్పాటుకు సభలో తీర్మానం చేసి ఉన్నతాధికారులకు నివేదించాలని పలువురు నాయకులు కోరారు. ప్రతి శని, సోమవారాలలో తమ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులోనే ఉంటాడని పని కావలసిన వారు దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా పనికల్పిస్తామని ఆమె తెలిపారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధారాణి, ఉప సర్పంచ్ మమత, గ్రామజ్యోతి అధికారి ఇంద్రావతి, మహిళా సంఘం సీసీ తిరుపతమ్మ, ఆశ వర్కర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పార్టీల నాయకులు ఎస్‌ఏ రాజు, గోపీ, మహేందర్‌రెడ్డి, వెంకటేష్, అబ్రహాం, విజయ్, చింతలన్న, యోబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి

కేజీబీవీ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

అమరచింత : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు గురువారం దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ హెచ్‌బీ రాజేందర్‌సింగ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ సత్యనారాయణరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రాజేందర్‌సింగ్ మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి వారు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త మండలమైన అమరచింతకు కేజీబీవీని మంజూరు చేసిందని, ఇక్కడ సిబ్బంది కొరత ఏ మాత్రం లేదన్నారు. విద్యార్థినులు ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కలాంపాషా, గోపి, సుల్తాన్, సర్దార్‌బేగ్, కేజీబీవీ ఎస్‌వో హేమలత, సీఆర్టీలు నారాయణమ్మ, చందన, సునీత, విజయలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.



కేజీబీవీ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

దళితులపై దాడి చేసిన వారిపై

చర్యలు తీసుకోవాలి

అమరచింత : మహారాష్ట్రలోని పూణెలో దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ 1818 జనవరి 1న పీష్వాల్‌పై యుద్ధం చేసి మహరులు విజయం సాధించారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జనవరి 1న దళితులు రెండువందల సంవత్సరాల వార్షికోత్సవ సభ జరుపుకుంటుండగా హిందూ ఎక్తా ఆగాడి సంస్థ, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంఘాలు దళితులపై దాడి చేసి వారి మృతికి కారణమయ్యారన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌ఐ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు చింతలన్న, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, కేవీపీఎస్ నాయకులు శ్యాంసుందర్, సురేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, మహిమూద్, సత్యం పాల్గొన్నారు.

నాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు



కందులను పరిశీలిస్తున్న మానిటరింగ్ అధికారి యాదగిరి

మదనాపురం : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో హాకా ద్వారా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రానికి గురువారం రైతులు భారీగా కందులను తీసుకువచ్చారు. మానిటరింగ్ అధికారి యాదగిరి, ఇన్‌చార్జి కోటయ్య, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, మార్కెట్ డైరెక్టర్ శంభుప్రసాద్‌లు కందులను పరిశీలించారు. ఈ సందర్భంగా మానిటరింగ్ అధికారి యాదగిరి మాట్లాడుతూ గురువారం ఒక్కరోజే 6వందల యాభై క్వింటాళ్ల వరకు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. క్వింటాల్ కందులకు రూ.5,450 మద్దతు ధర అందజేస్తున్నట్లు తెలిపారు. రైతు నుంచి ఎకరాకు ఏడు క్వింటాళ్ళ కందులు కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెత్త సేకరణ వాహనానికి

మైక్ ఏర్పాటు చేసిన సర్పంచ్

అమరచింత : పట్టణంలో చెత్త సేకరించేందుకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌కు గురువారం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి మైక్ సెట్‌ను అమర్చి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆయా కాలనీలలో ప్రజలు చెత్తను తమ ఇండ్ల ముందే వేసుకుంటున్నారని, అలా వేయడం వల్ల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. దీంతో పంచాయతీ కార్యాలయ ట్రాక్టర్‌ను చెత్త సేకరించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ట్రాక్టర్ చెత్త సేకరించేందుకు ఆ యా కాలనీలోకి రావడం గుర్తించేందుకు రూ.18వేల పంచాయతీ నిధులతో మైక్ సెట్‌ను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లోనే చెత్తను వేసి చెత్త సేకరణకు సహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, పంచాయతీ సిబ్బంది హరికృష్ణ, ప్రభాకర్, తిప్పన్న, కృపను, లక్ష్మన్న పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం



నరేష్‌రెడ్డి

అమరచింత : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందు నిలిచిన యువ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించడం పట్ల టీఆర్‌ఎస్వీ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ రమేష్, నరేష్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తలపెట్టిన మలి దశ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా అదేవిధంగా టీఆర్‌ఎస్వీకి రాష్ట్ర తొలి అధ్యక్షుడిగా, టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా పనిచేశారని తెలిపారు. తాను తెలంగాణ ఉద్యమ బాటలో నడిచేందుకు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను స్ఫూర్తిగా తీసుకుని గతంలో టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధనలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్‌కు వినతి

అమరచింత : పట్టణంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎన్నో సార్లు గ్రామ సభ దృష్టికి తెచ్చిన వాటిని పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గొల్లవీధి కాళికా దేవి గుడి వద్ద కరెంట్ వైర్లు కిందకి వేలాడాయని, టీడీపీ ఆఫీస్ పక్కన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఊరి బయటకు మార్చాలన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలకు పూర్తి స్థాయిలో కల్వర్టులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం నాయకులు అజయ్, రాఘవేంద్ర, తౌఫిక్, రఘు, శ్యాంసుందర్ ఉన్నారు.

జిల్లా దవాఖానలో..

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



రోగుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి వైద్యం : వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా దవాఖానని కలెక్టర్ శ్వేతామహంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో మౌలిక వసతులు, సిబ్బంది విషయమై ఆర్ఎం శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రోగుల నమోదు రిజిష్టర్‌ను పరిశీలించారు. ల్యాబ్ టెస్టుల వివరాలు, ఎక్సరే ప్లాంటు, ప్రసూతి విభాగంలో ఉన్న వసతులను పరిశీలించారు. వైద్యం ఎలా అందుతుందన్న విషయమై అక్కడికి వచ్చిన రోగులను అడిగి తెలుసు కున్నారు. దవాఖానలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని ఆర్ఎంబీ ఈఈ మురళీధర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో దవాఖాన వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు



ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మదనాపురం : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అంటు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. మండలంలోని దుప్పల్లి గ్రామంలో గురువారం రైతు సమన్వయ సమితీ గ్రామ కోఆర్డినేటర్ మాసన్న, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు వెంకట్రాములు ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడేళ్లలో రాష్ట్ర రైతాంగానికి 24గంటల విద్యుత్ అందిస్తామని చెప్పగా, అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిలు మాట్లాడుతూ కష్టతరమైన వాగ్దానాలు సీఎం కేసీఆర్ చేస్తున్నారని, వారు చెప్పినట్లు రైతులకు నిరంతర విద్యుత్ అందజేస్తే సీఎం కేసీఆర్ గారికి అసెంబ్లీలో తామే పాలాభిషేకం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. ప్రియతమ ముఖ్యమంత్రి తను ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతులకు 24గంటల విద్యుత్ అందిస్తు, రైతు బాంధవుడు అయ్యారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తమ మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్‌కి పాలాభిషేకం చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కాని, మాటల ప్రభుత్వం కాదని అన్నారు. ప్రతిపక్షనాయకులకు ఇప్పటికైనా సిగ్గుతెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాసన్న, టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, సుక్కమాసన్న, వెంకట్రాములు, మణివర్దన్, వెంకటన్న, నరేందర్‌గౌడ్, జి.మాసన్న, రాజు, ఈశ్వరయ్యా, ఎండి. పాష, జి.వెంకటన్న, రాంచంద్రనాయక్, రవినాయక్, రాజునాయక్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

7 నుంచి పంటల వివరాల సేకరణ



సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ఈనెల 7 నుంచి పంటల వివరాల సేకరణ చేయనున్నట్లు తహసీల్దార్ జె.కె. మోహన్ పేర్కొన్నారు. గురువారం కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జాయింట్ అజమాయిషి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది జూన్ నుంచి నవంబర్ వరకు జరిగిన పంటల సాగు వివరాల సేకరణకు ఈ సోమవారం నుంచి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికే నివేందించాల్సిన రిపోర్టు భూ రికార్డుల ప్రక్షాళన పనుల నిమిత్తం జాప్యం జరిగిందన్నారు. జనవరి 7 నుంచి ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా గ్రామాలలో పర్యటించి పంటల సాగు వివరాలు సేకరించనున్నట్లు చెప్పారు. దీని బట్టి నీటితీరువా పన్నులు వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు. 15 రోజుల్లో పంటల వివరాలు సేకరించి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి

ఎస్ఎంసీలు పాటుపడాలి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఈవో సిద్దేశ్వర్

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పాఠశాల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీలు పాటుపడాలని ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాల యాజమాన్య కమిటీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల విధులు, నిధుల పట్ల కమిటీ సభ్యులు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. శిక్షణలో భాగంగా మండల విద్యాధికారి సిద్దేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేయాలన్నారు. గ్రామస్తులు, రాజకీయ ప్రముఖుల సహకారంతో పాఠశాల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, అనంతరాం, మంజులత, సావిత్రి, కాంప్లెక్స్ హెచ్ఎంలు నాగేంద్రమ్మ, దశరథ్, సుదర్శన్, సమీయోద్దీన్, పాఠశాలల హెచ్ఎంలు, ఉమ్మడి మండలం ఎస్ఎంసీ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

వ్యక్తి గత మరుగుదొడ్లపై ప్రజలకు

అవగాహన కల్పించాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

వనపర్తి రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా స్వచ్ఛత గ్రీహిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ మిషన్ అధికారులు సత్యానారాయణ అవగాహన కల్పించారు. బహిర్భూమి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించాలని పటాన్ని గీసి వివరించారు. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మించుకొవటం వల్ల లాభాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరేందర్‌చారి, అక్షిత, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}, n = 3$

A ఉపసమితుల సంఖ్య $=\{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $=\{\emptyset , \{1\}, \{2\},\{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\},$

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.



For Feedback...

vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- ✔ సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- ✔ జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- ✔ సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- ✔ సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

$A= \{2, 4, 6, 8\}$

$K= \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**

   ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

   బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

   సి. ఇండియాలోని అందమైన యువకులు

   డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- ✔ సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, ...\}$ – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- ✔ సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, ...\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ✔ ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ✔ $\notin$ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: $X =\{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా $3\varepsilon X$ గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా $6\notin X$ గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. $K= \{x/x\varepsilon R, x^2 =1\}$

సి. $R= \{x/x\varepsilon N, x+1=2\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

$N =\{1,2,3,4, ...\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, ...\}$

$W = \{0, 1, 2, 3, ...\}$

3. శూన్య సమితి

- ✔ మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని $\emptyset$, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

   ఎ. $\{\emptyset\}$ బి. $\{0\}$ సి. $\emptyset$ డి. పైవన్నీ

2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

   ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

   బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

   సి. $R= \{x/x \varepsilon N, x+2=2\}$

   డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ✔ ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. $R= \{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ✔ ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదాః μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- ✔ A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- ✔ జాబితారూపం $A = \{f, o, l, w\}$
- ✔ జాబితారూపం $B = \{w, o, l, f\}$
- ✔ జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

$E = \{a, e, i, o, u\}, F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ✔ ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- ✔ A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$ అయితే n(A) =4

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ అయితే n(A) =?

   సమాధానం: $K = \{1, 2, 3, 4\}$ = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. $n(\emptyset)$ =

   ఎ. 0 బి. 1 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. $V= \{X/X\ \varepsilon Q, 0<X<2\}$ అయితే n(V) =?

సమాధానం: $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. $B = \{X/X\ \varepsilon N, X+4 = 2\}$ అయితే n(B) =

   ఎ. 1 బి. 0 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 $N = \{1, 2, 3, ...\}$

0+4 = 4 but $0 \notin N$

n(B) = 0

2. $C = \{X/X\ \varepsilon W, X+4 = 4\}$ అయితే n(C) =

   ఎ. 1 బి. 0 సి. $\emptyset$ డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that $0\varepsilon N$

$w = \{0, 1, 2, 3 ....\}$

n(c) = 1

3. $F = \{X/X\ \varepsilon IR, X2 = 1\}$ అయితే n(F) =

   ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

$F = \{x/x\ \varepsilon IR, x2 = 1\}$ – లాక్షణిక రూపం

$1\varepsilon IR$, 12 = 1 ; $-1\varepsilon IR$, (−1)2 = 1

$F = \{1, -1\}$

n(F) = 2

4. **తుల్య సమితులు**

- ✔ A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- ✔ అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- ✔ A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}, B = \{a,b,c,d\}$ అయితే n(A)=4, n(B) = 4

- ✔ n(A)= n(B)
- ✔ కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- ✔ సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- ✔ B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- ✔ దీనిని గుర్తు పరంగా $B\subset A$

ఉదాః

1. $A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{2, 4, 6\}$

   $B\subset A$ అవుతుంది.

2. $B = \{2, 4, 6\}, B = \{2, 4, 6\}$

   $B\subset A$

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

   $A\subset A$ (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- ✔ $B\subset A, B\neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

$A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{1, 3, 5\}$

$B\subset A, B\neq A$

7. **ఉన్నత సమితి**

- ✔ B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A\supset B$ అని రాస్తారు.

ఉదా:

1. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3\}$

   $B\supset A, B\neq A$

   B, Aకు క్రమోప సమితి.

   A, Bకు ఉన్నత సమితి. $A\supset B$

2. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3, 4\}$

   $B\subset A, B=A$

   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. $A\subset B, B\subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. $A\subset B, B\subset C$ అయితే $A\subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$


వేరుశనగ పంట

చేను చెలక

మెలకువలు పాటిస్తేనే..

అధిక దిగుబడులు

- వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను సాగు చేసుకోవాలి..
- పాలమూరు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రామకృష్ణబాబు

మహబూబ్‌నగర్ వ్యవసాయం : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నేలలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు యాసంగి పంటలకు అనుకూలంగా ఉన్నాయి.. ప్రాజెక్టుల కింద, చెరువు కుంటలు, బోరుబావుల కింద అక్కడక్కడ వరి పంటను సాగు చేశారు. ఈ పంటతోపాటు వేరుశనగ, టమాట, బెండ, బీర, కాకర వంటి కూరగాయల పంటను బోరుబావుల కింద సాగు చేశారు. అయితే అధిక దిగుబడుల కోసం తగిన మెలకువలు పాటించాలని జిల్లా కేంద్రంలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త రామకృష్ణబాబు తెలిపారు.

వేరుశనగ సాగులో..

జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగైంది. ప్రస్తుతం కాత దశలో ఉంది. ఈ పంటకు ఆకుముడత, పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చపురుగు అధికంగా కనిపిస్తుంది.

ఆకు ముడత తెగులు : వేరుశనగ పంట సాగు చేసిన 15 రోజుల నుండే ఆకు ముడత తెగులు కనిపిస్తుంది. ఆకులపై గోదుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. ఆకుమచ్చ రంగులో నల్లని తల కల్గిన పిల్ల పురుగులు ఉంటాయి. 2,3 ఆకులను కలిపి వాటిలో ఉండి పచ్చదనాన్ని తినడం వల్ల ఆకులు ఎండి, కాలినట్లు కనబడతాయి. దీనినే రైతులు అగ్గి తెగులు కూడా అంటారు. నివారణకు క్వినాల్ ఫాస్ 2.0 లేదా మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు : తల్లి రెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన గుంపుగా గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులుగా చేరి ఆకు పత్రహరితాన్ని గోకి తింటాయి. ఆకు జల్లెడగా మారుతుంది. రాత్రి పూట మొక్కలను ఆశించి ఆకులను పూర్తిగా తినేస్తాయి. పగటివేళ ఈ పురుగు నేలలో దాగి ఉంటుంది. నివారణకు నివారణకు క్వినాల్ ఫాస్ 2.మి.లీ, లేదా మోనోక్రోటాఫాస్1.6 మి.లీ. లేదా వేప నూనె 5 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.


టమాట సాగులో..

జిల్లాలో టమాట సాగు పెరిగింది. ఈ తోటకు ఎక్కువగా ఆకు ముడత తెగులు సోకుతుంది. ఈ తెగులు సోకితే దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉంది. మొక్కల ఆకులు, కాండం, కాయమీడ గోదుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేణా ఆకులు మాడిపోతాయి. నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాప్టాన్ లేదా మాంకోజెబ్ కలిపి 15 రోజులు వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. వడ తెగులు ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు పసుపు రంగుకు మారి, వాడిపోయి మొక్క చనిపోతుంది.

కాయ తొలుచు పురుగు : ప్రస్తుతం వేరుశనగలో, టమాట, బెండ, వంటి తోటలో కాయతొలుచు పురుగు అధికంగా కనిపిస్తుంది. ఇది లేత ఆకులను కొమ్మలను తినేస్తుంది. కోత దశలో కాయలకు తొలిచి నాశనం చేస్తుంది. దీని నివారణకు ఎర పంటలను వేయాలి. ఒక వరుస బంతి మొక్కలను టమాట నారుకంటే 20 రోజుల ముందు వేయాలి. ఎకరాకు నాలుగు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలి. అధికంగా కనిపిస్తే లీటర్ నీటికి క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

పచ్చదోమ : ఆకుల అడుగు భాగం నుంచి పచ్చదోమ రసాన్ని పీల్చిడం వల్ల ఆకుల చివర్లు పసుపు పచ్చగా మారి క్రమేపి ఆకు ఎర్రబడి ముడుచుకుంటుంది. నివారణకు డైమిథోయెట్ 2 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.


జిల్లాలో వరి తుకం పనుల్లో కూలీలు


సాగైన టమాట తోట

వరి సాగులో..

జిల్లాలో యాసంగిలో అధికంగా వరి పంటను సాగు చేసే అవకాశం ఉంది. ఈ పంటకు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉంది. ముందుగానే రైతులు పంటను కాపాడేందుకు నాటే సమయంలో నారు కొనలు తుంచి నాటుకుంటే కాండం తొలుచు పురుగు గుడ్లను అరికట్టవచ్చు. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు పిచికారి చేయాలి. పై పంటలకు సస్యరక్షణ చర్యలు పాటిస్తేనే దిగుబడులు అధికంగా వచ్చే అవకాశం ఉంది.

వరి సాగులో సస్యరక్షణ

- పంటల సాగుపై సూచనలు, సలహాలు పాటించాలి
- వివిధ పంటల తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు

బిజినేపల్లి: పంటల్లో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా రైతులు పాటించాలని కేవీకే కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు సూచిస్తున్నారు. పంటలు పండించడంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. పంటలను ఆశించే తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ జిల్లాలో యాసంగి వరిపంట సాధారణ విస్తీర్ణం 6.14 లక్షల హెక్టార్లకు గాను డిసెంబర్ మొదటి పక్షం 15 రోజుల వరకు సుమారు 30,424హెక్టార్లలో నాట్లు వేయడం జరిగినది. ఈ డిసెంబర్ రెండవ పక్షంలో చలి తీవ్రత (ముఖ్యంగా రాత్రి ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల సెల్సియస్ నుండి 14 డిగ్రీల సెల్సియస్ నమోదవుతున్నవి) పెరగడం జరిగినది. దీని ఉధృతి ఇంకా 7నుంచి పది రోజుల వరకు కొనసాగే అవకాశం ఉన్నది. దీని వలన రాత్రి వేళలో మంచు పడడం వలన అగ్గి తెగులు సోకే అవకాశం ఉన్నది. దీనికి తోడు ఇంకా నారుమడి దశలో ఉన్న మొక్కలు సరిగ్గా ఎదగక నాట్లు ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈ క్రింది చర్యలు నారుమడిలో మరియు ప్రధాన పొలంలో తప్పకుండా పాటించాలి.

- చలి వలన నారు ఎదుగుదల లోపించటం, నార్లు ఎర్రబడడం సర్వ సాధారణం, కావున చలి నుండి కాపాడటానికి నారు మడులను కప్పటానికి సన్నటి పాలిథిన్ పట్టాను కర్రలతో లేదా ఊచలతో అమర్చాలి.
- రాత్రి వేళలో నారుమడిలో సమృద్ధిగా నీటని ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీటిని తీసివేసి మరళ ఉదయం 10-11 మధ్య నీటిని పెట్టినట్లయితే నారు ఎదుగుదల బాగా ఉంటుంది.
- నారుమడిలో జింక్ లోప లక్షణాలు కన్పించిన వెంటనే జింక్ సల్ఫేట్ 2.0 గ్రాములు లీటరు నీటికి కలిపి అవసరం మేరకు 1-2 సార్లు ఐదు రోజుల వ్యవధిలో పిచుకారి చేయాలి.
- విత్తిన 15 రోజులకు పై పాటుగా వేసే యూరియాతో (2.5 కిలోలు) పాటు కార్బండాజిమ్ 25% + మ్యాంకోజెట్ 50% కలిగిన మిశ్రమ శిలింధ్ర నాశకాన్ని 6.25 గ్రాములు పట్టించి నారుమడిలో వేయాలి. యాసంగిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి 15 రోజులకు 2 గంటల నారుమడికి 800ల గ్రాములు కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు వేసుకోవాలి.
- చలికి నారు ఎదగక ఆలస్యమైతే నాటు వేసే వారం రోజుల ముందు మరొకసారి నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి.
- యాసంగి వరి సాగులో రైతులు ఎక్కువగా సాగు చేసే రకాలలో తెలంగాణ సోన (ఆర్.ఎన్.ఆర్ 15048), కునారం సన్నాలు(కె.ఎన్.ఎమ్118), బతుకమ్మ (జె.జి.యల్ 18047), శీతల్ (డబ్ల్యూ.జి.ఎల్ 283), కాటన్ దొర సన్నాలు (ఎం.టి.యు 1010), ఐ.ఆర్ 64, తెల్లహంస, జగిత్యాల సాంబ(జె.జి.ఎల్ 3844) వంటి రకాలు అతి ముఖ్యమైనవి.
- దాదాపు అన్ని రకాలలోను యాసంగిలో ఆశించే కాండం తొలిచే పురుగు వల్ల ప్రతి రైతు ఎకరాకు 3-5 బస్తాల దిగుడి నష్టపోయే అవకాశం ఉంది. వానాకాలం పంట కాలంలో కూడా అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల కాండం తొలిచే పురుగు ఆశించి తెల్ల కంకుల వల్ల రైతులు చాలా నష్టపోయారు. కాబట్టి యాసంగి పంటలో నారుమడి దశ నుండే అప్రమత్తంగా ఉండాలి. ముదురు ఎండుగడ్డి లేదా పసుపు రంగులో ఉండే రెక్కల పురుగులు లేత నారు కొనల మీద గోధుమ రంగు ముద్దల వలె గుడ్లు పెడతాయి. ప్రధాన పొలంలో పిలక దశలో ఆశిస్తే మొవ్వు చనిపోవడం మరియు అంకురం నుంచి చిరు పొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్లకుంకులు రావడం గమనిస్తూ ఉంటాము.
- ఎకరాకు సరిపడే నారుమడిలో ఒక లింగాకర్షఖ బుట్ట(2-3 గుంటలకు / ఒక బుట్ట) అమర్చి కాండం తొలిచే పురుగు ఉధృతి గమనించాలి. అలాగే ప్రధాన పొలంలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు అమర్చి వారానికి బుట్టకు 25 మగ రెక్కల పురుగులు పడిన వెంటనే పిలక దశలో సస్యరక్షణ చేపట్టాలి.
- ఈ దశలో ఎసిఫెట్ 75 ఎస్.ఇ 1.5 గ్రాములు (300 గ్రాములు ఎకరాకు) లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2 గ్రాములు (400 గ్రాములు ఎకరాకు) లైదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 శాతం గుళికలు 4 కిలోలు ఎకరాకు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు వాడుకోవాలి.
- అంకురం నుండి చిరు పొట్ట దశలో తప్పనిసరిగ్గా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.ఇ 2 గ్రాములు లేదా క్లోరంట్రానిప్రోల్ 0.3 మి.లి లీటరు నీటికి చొప్పున ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణం తయారు చేసుకొని పిచుకారి చేయాలి.
- అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లజోల్ 0.6 గ్రాములు లీటరు లేదా ఇసోప్రోథయోలెన్ 1.5 మి.లి లీటరు నీటికి కలిపి 7-10రోజుల వ్యవధతో వాతవరణ పరిస్థితులను బేరిజు వేసుకొని రెండుసార్లు పిచుకారి చేయాలి.





పదికి.. పదును



ప్రతిభ పరీక్ష రాస్తున్న విద్యార్థినులు (ఫైల్)

పదోతరగతిలో మెరుగైనఫలితాల కోసం ప్రత్యేక తరగతులు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉపాధ్యాయులు

జిల్లా వ్యాప్తంగా 184 పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు

పరీక్ష రాయనున్న 7800 మంది విద్యార్థులు

రాష్ట్రంలోనే మొదటి పదిస్థానాల్లో జిల్లాను నిలిపేందుకు కృషి

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పదిలో ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖాధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం సర్కారు బడుల బలోపేతానికి అధిక నిధులు కేటాయించడంతో పాటు అవసరమైన చోట ఉపాధ్యాయులను నియమించింది. అంతే కాకుండా ప్రతి పాఠశాలలో కనీసవసతులు కల్పించి ఏ లోటు లేకుండా చూస్తున్నది. పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అయితే ఫలితాలు సాధించడం పంతుళ్ల బాధ్యతగా భావించి జిల్లాలోని అన్ని సర్కారు బడుల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో విద్యార్థులుకు ఆయా సబ్జెక్టులపైన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలోనే జిల్లాకు మొదటి పదిస్థానాల్లో నిలబెట్టాలనే పట్టుదలతో పంతుళ్లు కృషి చేస్తున్నారు.

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో జిల్లాలోని అన్ని సర్కారు బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రైవేటుకు దీటుగా ఫలితాలు రావాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు సైతం కృషి చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రెండు పూటలా తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ముందస్తుగానే ప్రత్యేక తరగతులు నిర్వహ్తిన్నామని జిల్లా విద్యాధికారి వెల్లడించారు. రోజుకు ఒక్క పూట డిసెంబర్ నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించినప్పటికీ జనవరి నుంచి రెండు పూటలా తరగతులను నిర్వహిస్తున్నారు. నెల రోజులుగా మధ్యాహ్నం మాత్రమే రెండు తరగతులు నిర్వహించగా ఈ ఏడాది మొదట్నుంచి రెండు పూటలా నాలుగు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి తరగతికి 1:30 గంటల సమయంతో ఉదయం రెండు తరగతులు, మధ్యాహ్నం రెండు తరగతులను నిర్వహిస్తూ, ఉదయం, సాయంత్రం మరో రెండు గంటలు అదనంగా ప్రత్యేక బోధన చేస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఉదయం 8:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, ప్రైవేటు, ఏయిడెడ్, సాంఘీక సంక్షేమ గురుకులాలు, మోడల్ పాఠశాలలు కలిపి 184 ఉండగా అందులో 7800 మంది విద్యార్థులు పది పరీక్షలకు రాయనున్నారు. అంతేకాకుండా గత పరీక్షల్లో ఫెయిల్ అయిన దాదాపు 1000 మంది విద్యార్థులు తిరిగి పరీక్షలు రాయనున్నారు. ఆయా మండలాలకు తగ్గట్లుగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. పది పరీక్షల్లో జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఆశాఖ అధికారులు తెలుపుతున్నారు.

ప్రైవేటుకు దీటుగా..

రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతేక చర్యలు తీసుకున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అన్నివర్గాల విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నది. అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి పకడ్బందీగా బోధించేలా పర్యవేక్షిస్తుంది. ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు డీటుగా సర్కారు బడుల్లో ఫలితాలు రావాలన్న పట్టుదలతో ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు అంకితభావంతో పనిచేస్తున్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి తరగతులు నిర్వహిస్తున్నారు. ఏ సబ్జెక్టులోనూ విద్యార్థి ఇబ్బంది పడకుండా, భయాందోళనలకు గురికాకుండా మానసిక ధైర్యాన్ని నింపి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. చదువులో కాస్త వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు చెబుతున్నారని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పదికి.. పది పాయింట్లు ..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పదికి పది జీపీఏ సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి పదిలో పదికి పాయింట్లను సాధించి, గురుకులాల్లో, పాలిటెక్నిక్ కళాశాలలు, ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందేలా ప్రోత్సాహమందిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గత ఏడాది పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 74.00 సాధించగా రాష్టంలో జిల్లా చివరి స్థానంలో నిలిచింది.

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం..



పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. డీఈవో ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నాం.

– సిద్ధేశ్వర్, మండల విద్యాధికారి, ఆత్మకూరు

జిల్లాకు మొదటి పది స్థానాల్లో చోటు..



గతేడాది 31వ స్థానంలో నిలిచిన పరిస్థితుల్లో ఈ ఏడాది రాష్ట్రంలోనే మొదటి 'పది' స్థానాల్లో జిల్లాను నిలిపేందుకు కృషిచేస్తున్నాం. నెలరోజుల ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తరగతులను ప్రారంభించాం. మండలాల వారీగా పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయులను అప్రమత్తం చేస్తున్నాం. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నాం. ఉపాధ్యాయులు పట్టుదలతో బోధిస్తున్నారు.

– సుశీందర్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి

సిలిండర్లపైనే వంటలు

కేజీబీవీల్లో వంట చెరుకుకు స్వస్తి

అడవుల పరిరక్షణే ధ్యేయంగా సర్కార్ ముందుకు

ఆచరణను సుసాధ్యం చేసిన తెలంగాణ సర్కార్



వనపర్తి విద్యావిభాగం : రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నది. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వంట చెరుకుకు స్వస్తి పలికి సీలిండర్లను వినియోగిస్తున్నారు. ఇటీవల విద్యాశాఖ కమిషనర్ జి.కిషన్ ఆదేశాల మేరకు కేజీబీవీలలో సిలిండర్లను అందజేశారు. కాగా కమిషనర్ ఆదేశాలతో శరవేగంగా అమలు చేశారు. రాష్ట్రంలోనే తొలిసారిగా వనపర్తి జిల్లాలో ఉన్న 14 మండలాల్లో అమలు చేశారు. వనపర్తి జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు తక్షణమే విద్యాశాఖ అధికారి కిషన్ ఆదేశాలను అమలు చేస్తూ ప్రతినెల రూ.30వేల ఖర్చుతో కేజీబీవీల్లో సిలిండర్‌పైనే వంట చేసేందుకు ఏర్పాటు చేశారు. దాదాపు నెలకు 20నుంచి 25 సీలిండర్లు అవసరమైనప్పటికీ గ్యాస్ ఏజెన్సీలతో రూ.7500 డిపాజిట్ చేయించి ప్రతి కేజీబీవీలో 4 సిలిండర్లు అందుబాటులో ఉంచారు. ఈ విధానం డిసెంబర్ 1 నుంచి జిల్లాలోని 14 కేజీబీవీలలో అమలు చేస్తున్నారు.



పెబ్బేరు కేజీబీవీ పాఠశాలలో సిలిండర్‌పై వంట చేస్తున్న దృశ్యం

ప్రయోజనాలు ..

కేజీబీవీలలో ఒక్కొక్క హాస్టల్ లో 200 నుంచి 300 మంది విద్యార్థులు ఉండడంతో వంట చెరుకు భారీగా అవసరమవుతుంది. జిల్లావ్యాప్తంగా వంట చెరుకు అధికంగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారానికి తూట్లు పోడిచినట్లవుతుంది. కలప నరికివేత వల్ల పర్యావరణం దెబ్బతింటున్నదని వంట చెరుకుకు స్వస్తి చెప్పి సిలిండర్లను వినియోగిస్తున్నారు.

ఇబ్బందులు తొలిగాయి..

జిల్లా వ్యాప్తంగా 14 కేజీబీవీలలో గ్యాస్ సిలిండర్ల ద్వారా వంట చేస్తున్నారు. గ్యాస్‌పై చేస్తే నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందిస్తున్నాం. కిచెన్‌లో పొగబారి నుంచి రక్షణ లభించింది. వంట చేసే వాళ్లకు ఇబ్బందులు కూడా తగ్గాయి. వర్షాకాలం, చలికాలంలో వంట చెరుకు పచ్చిగా ఉండి ఆహార తయారీలో నాణ్యత దెబ్బతినేది. ప్రస్తుతం గ్యాస్‌తో సకాలంలో నాణ్యతగా వంట చేస్తున్నాం.

– వసంతలక్ష్మి, డీసీడీవో

కమిషనర్ ఆదేశాలను అమలు చేశాం..

నవంబర్ చివరి వారంలో కమిషనర్ ప్రతి కేజీబీవీలో గ్యాస్ పొయ్యితోనే వంటలు చేయాలని ఆదేశించారు. వెనువెంటనే జిల్లాలో అమలు చేశాం. పాఠశాల నిర్వహణ నిధులతోనే నిర్వహిస్తున్నాం. సాంఘీక సంక్షేమ హాస్టళ్ల మాదిరిగా కేజీబీవీల్లో కూడా వంట గ్యాస్ పథకాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాం.

– సుశీందర్‌రావు, జిల్లా విద్యాధికారి

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వనపర్తి

ntnews.com ntwanparthy.com

మైనర్ కాలువల ఏర్పాటుకు స్థల పరిశీలన

గోపాల్‌పేట : కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భాగంగా తవ్విన డీ-8కాలువకు అనుబంధంగా మైనర్ కాలువల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గురువారం మండలంలోని ఏదుట్ల శివారులో జిల్లా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటయ్య సర్వేయర్లతో కలిసి భూములను పరిశీలించారు. సంబంధిత రైతులతో మాట్లాడారు. కాలువ తవ్వకాల్లో కోల్పోతున్న భూములు ఏడాదికి ఎన్ని పంటలు పండుతాయి. భూమిలో బోర్లు, బావులు ఉన్నాయా అనే విషయాన్ని ఆయన పరిశీలించారు. మైనర్ కాలువల ఏర్పాటుకు ఏదుట్ల శివారులో 30ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. డీ-8 కాలువ పొడువునా మైనర్ కాలువలను తవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ ఇఫ్తాకార్ అహ్మద్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, సర్వేయర్లు రఘువీరారెడ్డి, జయరాములు సర్పంచ్ నారాయణ యాదవ్, శ్రీధర్‌రావు ఉన్నారు.



ఎంజీకేఎల్ఐ డీ-8 కాలువ నుంచి మైనర్ కాలువల ఏర్పాటుకు భూములను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐఈవో సింహయ్య

వనపర్తి విద్యావిభాగం : తెలంగాణ ప్రిన్సిపాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం డీఐఈవో సింహయ్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అధిపతి ప్రిన్సిపాల్స్ సమయానుకూలతలను పాటిస్తే వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని క్యాలెండర్ అందరికి దిక్సూచీలాంటిదని ఆయన అన్నారు. అదేవిధంగా వార్షిక ప్రణాళిక, రోజువారి దినచర్యకు క్యాలెండర్ ఉపయుక్తంగా ఉంటుందని సింహయ్య చెప్పారు. ఈ ఆవిష్కరణలో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మద్దిలేటి, ఉపాధ్యక్షుడు ప్రకాష్‌శెట్టి, ట్రెజరర్ ప్రకాష్, కార్యాలయ ఏవో శ్రీనివాసులు, సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నమస్తే తెలంగాణ: మన తెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. మన తెలంగాణ పత్రిక అనతీకాలంలో ప్రజలకు చేరువైందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు పత్రికలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కొండన్న, నాయకులు లక్ష్మయ్య, వాకిటిశ్రీధర్, రాములుయాదవ్, యోగనందరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మన తెలంగాణ బృందం శ్రీనివాస్ రెడ్డి, రాజు, రమేష్, రాఘవేందర్‌గౌడ్, శ్రీకాంత్, తిరుపతయ్య, రాము తదితరులు ఉన్నారు.

జిల్లాకు చేరిన పూలే, అంబేద్కర్ రథయాత్ర

వనపర్తి క్రైం : మహనీయుల ఆశయ సాధనలో భాగంగా చేపట్టిన రాజ్యాధికార ప్రచార రథయాత్ర గురువారం వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ముందుగా పూలే అంబేద్కర్ జాతర ప్రచార రథాన్ని జనజ్వాల, ప్రజాకవి అక్కల బాబుగౌడ్ జెండా ఊపి రథయాత్రను ప్రారంభించారు. అనంతరం పూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ ప్రభుంజన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్‌లు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాతర కమిటీ అధ్యక్షుడు ఎరుకలి బాల్‌రామ్, కమిటీ సభ్యులు ఎర్రవల్లి వీరప్ప, కొమ్మురాములు, ర వీందర్, తిరుపతి, లక్ష్మయ్య, వినోద్‌కుమార్, గంధం నాగరాజు, సుమన్, శ్రీనివాసులు, నక్కరాములు ఉన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పెద్దమందడి : మండలంలోని అల్వాల గ్రామాలలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు జూనియర్ పశువైద్యాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందిస్తుందని తెలిపారు. ఈ టీకాలను మూడు నెలల లేగ దూడ నుంచి ముసలి పశువులకు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ సీజన్‌లో పశువులలో ఎద లక్షణాలను గుర్తించి కృతిమ గర్భాధారణ చేసుకోవాలని, అలాగే సకాలంలో రోగ లక్షణాలను గుర్తించి చికిత్స చేయించుకోవాలని కోరారు. అయా గ్రామాలలో మొత్తం 560 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శంకరయ్య, అంజలమ్మ, ఇంద్రమ్మ, గోపాలమిత్రలు ఉన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

వనపర్తి సాంస్కృతికం : జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాసవీ భవన్‌లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పిన్నం వసంత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ 9010526448, 98853591167 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

పారదర్శకంగా నిధులు చెల్లింపు

- సమర్థవంతంగా పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పీఏంవో అధికారి చంద్రశేఖర్

వనపర్తి విద్యావిభాగం : భవిత కేంద్రాలలో సమర్థవంతంగా పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పీఏంవో అధికారి చంద్రశేఖర్, నోడల్ అధికారిణి వరలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భవిత భవనంలో జిల్లా ఈఆర్‌పీ, ఐఈఆర్‌టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు భవిత కేంద్రాల వద్ద వైద్య పరీక్షలు, బోధన నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాలలో 181 మందికి నెలవారీగా రూ.250 చొప్పున నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వైకల్యం గలిగిన వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు కూడా ఎస్కార్ట్ అలవెన్స్‌లు మంజురయ్యావని తెలిపారు. అదేవిధంగా ఫిజియోథెపీ వైద్యులు అర్బియాకుంతాన, వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో అన్ని కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధి దశను మీడియా ద్వారా నిక్షిప్తం చేయనున్నట్లు వారు తెలిపారు. ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతా నంబర్ సంబంధించిన వివరాలను అందజేయాలని ఐఈఆర్‌పీ కో-ఆర్డినేటర్లను సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పీఎంవో అధికారి గణేష్, ఫిజియోథెరపీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్

వనపర్తి విద్యావిభాగం : మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెట్టుపల్లిలోని ఎంఎస్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు ఇంటర్ కాలేజ్ డిబెట్ కాంపిటీషన్‌లో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన అక్షయ, సుశ్మిత, సరితలు మొదటి స్థానంలో నిలిచారు. కవిత, గాయత్రీ ద్వితీయ స్థానంలో నిలిచారని ఆమె తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ, సిబ్బంది తదితరులు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

ఖిల్లా బస్టాండ్ పరిసరాల సర్వే పూర్తి



బస్టాండ్ ఆవరణలో సర్వే రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం వివాదాస్పదంగా మారిన సంఘటన విదితమే. ఇందులో భాగంగానే గురువారం ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ బాలకృష్ణ , పురావస్తుశాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో కలిసి సర్వే నంబర్ 1125 లో ఉన్న భూమిని సర్వేచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో చంద్రారెడ్డి ఆదేశాల మేరకు సర్వే నంబర్ 1125లో సర్వే చేయడం జరిగిందని ఈ నివేధికను ఆర్డీవోకు అందజేస్తామని సర్వేయర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, తహసీల్దార్ హరిలాల్, ఈవోఆర్డీ వినోద్‌గౌడ్, వీఆర్‌వో సుదర్శన్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి

గోపాల్‌పేట : గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని సేవాలాల్ సేవ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సభావత్ శ్రీనునాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. దీంతో తండావాసులే సర్పంచులుగా అవుతారని, తమ తమ తండాలను అభివృద్ధి చేసుకుంటారన్నారు. ప్రభుత్వం గిరిజనులకు రిజర్వేషన్ పెంచాలని కోరారు. ఈ నెల 6,7 తేదీలలో జడ్చర్లలో జరుగనున్న సేవాలాల్ సేవ 2వ హహాసభను విజయవంతం చేయాలని కోరారు.

సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలి

ఖిల్లాఘణపురం : రాష్ట్రంలోని కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జిల్లా ఐఎఫ్‌టీయూ సంఘం నాయకుడు సాంబశివుడు కోరారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలలో పనిచేస్తున్న టీచింగ్ సాఫ్‌నకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.5వేల నుంచి రూ.10వేలు జీతాలు పెంచిందని, హస్టల్‌లో పనిచేసే వర్కర్స్‌కు మాత్రం జీతాలు పెంచకుండా ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పేందుకే ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాకమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేజీబీవీలో పనిచేసే నాన్‌టీచింగ్ వర్కర్స్ వేలాదిగా పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చాడు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి

పెద్దమందడి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ గురువారం పెద్దమందడి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ గాంధేయ మార్గంలో దీక్ష చేస్తున్న మందకృష్ణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వినతి అందజేసిన వారిలో హనుమంతు, కృష్ణయ్య, చంద్రయ్య, పెంటన్న, రమేష్, నారాయణ, కర్ణ, సత్యన్న ఉన్నారు.

ఆదుకోండి ప్లీజ్..

- తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థిని
- ఖర్చు భరించలేకున్నాం- తల్లిదండ్రులు
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు
- చదువుల్లో ముందుంటుందన్న కేజీబీవీ ప్రిన్సిపాల్



పావని

నవాబ్‌పేట: ఆ అమ్మాయి మట్టిలో మాణిక్యం. పాఠశాలలో చదువుల తల్లిగా పేరు తెచ్చుకుంది. కానీ తన ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించుకునే సమయంలోనే పెద్ద అవరోధం ఏర్పడింది. ఆ నిరుపేద బాలికను తలసేమియా అనే మాయదారి జబ్బు ఆవరించింది. పేదరికం తన కుటుంబానికే కానీ తన ప్రతిభకు కాదని నిరూపించుకుంటున్న సమయంలో ఇలాంటి జబ్బు రావడంతో తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల కేంద్రంలోని కేజీబీవీ లో 7వ తరగతి చదువుతున్న వార్ల పావని అనే విద్యార్థినికి తలసేమియా వ్యాధి సోకింది. మండలంలోని తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య, రాములమ్మల కూతురు నవాబ్‌పేట కేజీబీవీలో చదువుతోంది. కొంత కాలం నుంచి పావని శరీర అవయవాల్లో మార్పులు రావడం, తరచూ అస్వస్థతకు గురి కావడంతో పరీక్షలకోసం వైద్యులను సంప్రదించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం తలసేమియా వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. ప్రతి నెల అమ్మాయికి రక్తంశుద్ధి చేయించాలని చెప్పారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులకు గుండెలపై గుండు పడినంత పనైంది. దీంతో కొంత కాలం నుంచి అమ్మాయి తండ్రి చెన్నయ్య అప్పులు చేసి హైదరాబాద్‌కు వెళ్లి కూతురుకు డయాలసిస్ చేయిస్తున్నాడు. ప్రతి నెలా ఖర్చుతో కూడుకొని ఉండటంతో చేసేది లేక తల్లిదండ్రులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. చదువులో బాగా రాణించే విద్యార్థిని ఆరోగ్యం రోజు రోజుకు విషమిస్తుండటంతో అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 7989281362 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దాతలు ముందుకురావాలి



విద్యార్థిని పావని చదువులో చాలా ఫస్ట్. అన్ని సబ్జెక్టులలో బాగా చదువుతుంది. కానీ రెండు మూడు నెలల తలసేమియా నుంచి చాలా ఇబ్బందులు పడుతోంది. తల్లిదండ్రులు కూడా చాలా బీదవారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకుంటే బాగుంటుంది.

-రాజ్యలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్, నవాబ్ పేట

ఎక్సైజ్ అధికారులకు పురస్కారాలు



పురస్కారాలు అందుకున్నవారితో అకున్ సబర్వాల్

మహబూబ్‌నగర్ క్రైం : గుడుంబా నియంత్రణకు కృషి చేసిన ఉమ్మడి జిల్లాలోని 11మంది ఎక్సైజ్ అధికారులకు ఆ శాఖ డైరెక్టర్ అకూన్ సబర్వాల్ ఉత్తమ పురస్కారాలు అందించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవనంలో అకున్ సబర్వాల్ చేతుల మీదుగా మహబూబ్‌నగర్ ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ ఎన్.దామోదర్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్, షాద్‌నగర్ సీఐ రామకృష్ణ, జడ్చర్ల సబ్ ఇన్‌స్పెక్టర్ బీ.జనార్దన్, అలంపూర్ ఎస్ఐ అనంతయ్య, అచ్చంపేట ఎస్ఐ నిజామొద్దీన్, ఆమన్‌గల్ హెచ్‌సీ. నవీన్‌కుమార్ రెడ్డి, కల్వకుర్తి హెచ్‌సీ జనార్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ కె.రామచంద్ర, వనపర్తి హెచ్‌సీ బీ.విష్ణు, గద్వాల మహేష్‌లు పురస్కారాలను అందుకున్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాత గుడుంబా నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సారాను ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని, బైండోవర్లు చేయాలని ఆదేశించడంతో ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకున్నది. రాష్ట్రంలో గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ఎక్సైజ్ అధికారులు అహర్నిశలు శ్రమించడంపై అకూన్ సబర్వాల్ అభినందనలు తెలిపారు. గుడుం బా తయారీని మానేసిన వారికి రుణాలను మంజూరు చేయడంలో కూడా పాలమూరు జిల్లా మొదటి స్థానం లో ఉంది. కాగా, పురస్కారాలను అందుకున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిని ఉమ్మడి జిల్లాల ఎక్సైజ్ డీసీ జయసేనారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

మార్చి వరకు నీటి విడుదల

కోడేరు : ఎంజీకేఎల్ఐ ద్వారా వచ్చే మార్చి నెలాఖరు వరకు రైతుల పొలాలకు సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగుతందని, రైతులెవరూ ఎలాంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని పసుపుల గ్రామ శివారులో ఉన్న ఎంజీకేఎల్ఐ బ్రాంచి కాలువను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఇక్కడి నుంచి సుమారు 120 కిలోమీటర్ల పొడవునా పాన్‌గల్ మండలం వరకు ఉన్న బ్రాంచి కాలువ ద్వారా చివరి గ్రామాలైన పాన్‌గల్ మండలంలోకి నీళ్లు సక్రమంగా రావటం లేదని ఆ మండలానికి చెందిన నాయకులు రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి గురువారం కోడేరు మండలం పసుపుల బ్రాంచి కాలువ వద్దకు చేరుకున్నారు.

అక్కడ సిబ్బందితో బ్రాంచి కాలువ గేట్లను పైకి ఎత్తించారు. దీంతో నీళ్లు పరుగుపరుగునా బ్రాంచి కాలువ వెంట పరుగెత్తాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఈ యాసంగిలో రైతుల సాగు చేసుకున్న పంటలకు మార్చి నెలాఖరు వరకు నీటి సరఫరా జరిపే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. రైతుల ప్రయాజనాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు. ఎంజీకేఎల్ఐ మూడో లిఫ్టు ద్వారా లక్ష ఎకరాలకు నీళ్లు అందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎంజీకేఎల్ఐ ఎస్ఈ భద్రయ్యను ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే పసుపుల బ్రాంచి కాలువ బ్యాంకింగ్‌ను ఎత్తు పెంచాలని గేట్లు ఎత్తివేసి కాలువ ద్వారా ఎన్ని నీళ్లు ప్రవహిస్తాయో అన్ని నీళ్లు వెళ్లే విధంగా చూడాలన్నారు. బ్యాంకింగ్ ఎత్తు 2అడుగులు, వెడల్పు 5అడుగులు, పెంచాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. తీగలపల్లి జనుంపల్లి గ్రామాల పొలాలకు నీళ్లు రావటం లేదని ఆయా గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, నాగశేషయ్య ఇతర రైతులు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకు వచ్చారు. అన్ని గ్రామాలకు నీళ్లు అందించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ రాంమోహన్‌రావు, జడ్పీటీసీ బస్తీరాంనాయక్, మాజీ సర్పంచులు మల్లయ్య, ఆంజనేయులు, నాయకులు యుగేందర్, గోపాల్‌రావు, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు ఉన్నారు.



ఎంజీకేఎల్ ఐ కాలువ వెంట వెలుతున్న మంత్రి జూపల్లి

సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించిన ఎంఈవో

గోపాల్‌పేట : మండలంలోని బుద్దారం గ్రామంలో పేద విద్యార్థులకు గురువారం సీజనల్ హాస్టల్‌ను మండల విద్యాధికారి నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి తోడుగా పేద విద్యార్థులకు ఉదయం అల్పాహారం రాత్రి భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు ఉపయోగించుకొని చక్కగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచు పానుగంటి శివకుమార్, ఎంపీటీసీ సభ్యులు రాచాల శేఖర్‌గౌడ్, హాస్టల్ నిర్వాహకులు సైదులు గ్రామస్తులు అచ్యుతరామారావు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నరేందర్



మృతుని కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి

- బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత

ఖిల్లాఘణపురం : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పల్లె ప్రజలు బ్యాంకు ఖాతాతో పాటు బీమా తప్పకుండా చేయించుకోవాలని వెల్కిచర్ల ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ రోహిత్ అన్నారు. మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన పాలమూరు ఎల్లయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందాడు. ఎల్లయ్య బ్యాంకులో బీమా చేయించు కోవడంతో బీమా రూపాయలు 2లక్షల చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్నో ఒడిదుడుకులతో ప్రయాణం సాగుతుందని, ఆ ప్రయాణలో అనుకోకుండా ఎన్నో ప్రమాదాలు జరుగుతుంటాయి.

ఆనారోగ్యం, రోడ్డు ప్రమాదాలతో అనేక మంది చనిపోతుంటారు. బీమా చేసిఉంటే వారు చనిపోయినా వారి కుటుంబానికి బీమా డబ్బులు ఆర్థికంగా తోడ్పాటు నిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది జగన్, గ్రామస్తులు చాంద్‌పాష, కిష్టన్న, నారాయణ తదితరులు ఉన్నారు.

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి

వనపర్తి విద్యావిభాగం : ప్రైవేట్ విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఆచార్య తిరుపతిరావు కమిటీ సిఫారసులను తక్షణమే రద్దుచేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఏడీ రాములు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తిరుపతిరావు కమిటీ సూచనలు విద్యార్థులకు అనుగుణంగా ఉండాల్సింది పోయి విద్యా సంస్థలకు అనుకూలంగా సూచనలు చేయడం దారుణమన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, అంజి, మహేష్, వజేంద్ర, రాజవర్ధన్, భరత్, వేణుగోపాల్ తదిదతరులు ఉన్నారు.

మరుగుదొడ్డిని.. వినియోగిస్తేనే పరిశుభ్రత

ఖిల్లాఘణపురం : గ్రామాల్లో ఉండే ప్రజలు మరుగుదొడ్లను వినియోగించినప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని స్వచ్ఛభారత్ కేంద్ర ప్రభుత్వ అధికారులు భరత్‌కుమార్, రమేష్‌లు అన్నారు. మండలంలోని షాపూర్, ఉరంచుతండా, అల్లామాయిపల్లి గ్రామాలలో గురువారం తెల్లవారుజామున 5 గంటలకు గ్రామాలకు చేరుకుని గ్రామంలో ప్రజలు బహిర్భూమికి బయటకు వెళ్తున్నారా.. లేక మరుగుదొడ్లను వినియోగిస్తున్నారా అనే అంశంపై సర్వే చేపట్టారు. అదేవిధంగా గ్రామంలో చెత్తాచెదారం, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల ఖిల్లాఘణపురం మండలం ఓడీఎఫ్‌గా ప్రకటించడం జరిగిందని ఇందుకు అన్ని గ్రామాలలోని మరుగుదొడ్లు ఉపయోగంలో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి జాతీయ స్థాయి స్వచ్ఛభారత్ కమిటీ బృందాలు ఇక్కడికి వస్తున్నాయని, ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయా లేదా అని తెలుసుకుంటున్నామన్నారు. షాపూర్ గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా ఉండేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, సర్పంచు మన్నెంగౌడ్, పంచాయతీ కార్యదర్శి రవితేజరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయ్యాన్నే గ్రామాలను సందర్శించేందుకు వెళ్తున్న స్వచ్ఛభారత్ అధికారులు

వెనుకబడిన వర్గాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

ఖిల్లాఘణపురం: వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పుట్టా ఆంజనేయులు, రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీలలో అన్ని మండల కేంద్రాలలోని అధికారులకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 17,18,19 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేడుతామని, 22వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

తుది దశలో..
రికార్డుల ప్రక్షాళన



- 54 అంశాల వారీగా సర్వే పూర్తి..
- గ్రామ పంచాయతీల్లో జాబితాల ఏర్పాటుకు సిద్ధం
- జాబితాలో తప్పులుంటే రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేసుకోవాలి
- మరో వారం రోజుల్లో పూర్తి కానున్న ఆన్‌లైన్ ఎంట్రీలు
- సరిచూసుకునేందుకు మరో అవకాశం
- రైతులకు త్వరలో నూతన పాస్‌బుక్‌లు



వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి : వనపర్తి జిల్లాలో 224 రెవెన్యూ గ్రామాలుంటే..భూ రికార్డుల ప్రక్షాళనకు 30 బృందాలను ఏర్పాటు చేసి సర్వే పూర్తి చేశారు. జిల్లాలోని 14 మండ లాల్లోని గ్రామాల వారీగా ఈ బృందాలు నవీకరణ పనులను పూర్తి చేశాయి. గత ఏడాది సెప్టెంబర్ 15న ప్రక్షాళన కార్యక్రమాన్ని జిల్లాలోని పెద్దమందడి మండలం వీరాయిపల్లిలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, కలెక్టర్ శ్వేతా మహంతిలు ప్రారంభించిన సంగతి విధితమే. అయితే, గ్రామాల్లో ప్రక్షాళనకు రెవెన్యూ బృందంలో తహసీల్దార్, ఉప తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ముగ్గురు గ్రామ రెవెన్యూ అధికారులు ప్రక్షాళనలో పాల్గొన్నారు. వీరితో పాటు అదనంగా రెవెన్యూ సర్వేయర్, వ్యవసాయ వి స్తరణ అధికారి, అటవీ బీట్ అధికారులను సహితం సమస్య ఉన్న సంద ర్భాల్లో ముందస్తు సమాచారంతో గ్రామాలకు రప్పించుకుని సర్వేను ముగించారు.

ఆన్‌లైన్‌లో నూతన రికార్డు వ్యవస్థ..

జిల్లాలో 224 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే పూర్తయింది. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రామాల నుంచి సేకరించిన సమాచారాన్ని కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామాల్లో వెలుగులోకి వచ్చిన తప్పిదాలన్నిటిని సరిచేస్తూ నూతన రికార్డు వ్యవస్థను సిద్ధం చేస్తున్నారు. వీటి ద్వారా మ్యానువల్ పహాణీ వివరాలను గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై గ్రామాల్లో దండోరా వేసి ప్రజలకు సమాచారం ఇచ్చి మరోసారి వివరాలను సరి చూసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అయితే, ఇప్పటికే ప్రతి మండ లం వారిగా కొన్ని గ్రామాల అన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయింది. ఇలా పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభల ద్వారా మరోసారి ప్రక్షాళనలో ఎలాంటి తప్పిదాలు లేకుం డా పూర్తి స్థాయి రికార్డులను సిద్ధం చేసేలా కార్యచరణ జరుగుతుంది. వీటి అనంత రం నూతన పాస్‌బుక్‌లను రైతులకు అందజేయ నున్నారు.

తప్పులుంటే పరిష్కారం..

గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల్లో ఏర్పాటు చేస్తున్న జాబితాల ద్వారా మరోసారి పరిశీలించుకునే వీలును కల్పిస్తున్నారు. ఇంకాను జాబితాలో తప్పులుంటే సవరించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసే జాబితాల్లో తప్పులుంటే అధికారులకు ఫిర్యాదు చేసుకోవాల్సి ఉంది. మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఎలాంటి లోపాలు లేకుండా జాబితాను తయారు చేస్తారు. గ్రామ పంచాయతీలో వేసిన జాబితాలో తప్పులుంటే సంబంధిత వీఆర్వో, లేదా తహసీల్దార్‌లకు రాత పూర్వంగా ఫిర్యాదు చేసుకోవాలి. సదరు ఫిర్యాదుతో రికార్డులను సరి చూసి పరిష్కరించనున్నారు.

54 అంశాల వారీగా సర్వే..

ఇటీవల మూడు నెలలపాటు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ ప్రక్షాళన లో దాదాపు 54 అంశాల వారీగా సర్వే కొనసాగింది. వీటిలో ప్రధానంగా ఎవరికెంత భూమి ఉంది..ఎవరి స్వాధీనంలో ఉంది..కాస్తులో ఎవరు.. పట్టాదారు ఎవరు.. ప్రభుత్వ భూమి.. అసైన్డ్ భూమి, వ్యవసాయం, వ్యవసాయేతర భూముల వారీగా ప్రక్షాళనలో భూముల వివరాలను సేకరించారు. హద్దుల వివాదం, భూమి వివరాలు తెలియకపోవడం, భూ రికార్డుల్లో పేర్లు రాకపోవడం, పాస్‌బుక్ ఉండి పహాణీలో పేరు తెలియకపో వడం, పహాణీ, పాస్ బుక్ ఉండి 1-బీలో పేరు లేకపోవడంలాంటివన్నీ సర్వేలో బయటకు వచ్చాయి.

5 లక్షల 53 వేల ఎకరాలు..

జిల్లాలో భూ సర్వే ద్వారా రెవెన్యూ భూముల వివరాలన్నిటినీ సేక రించారు. వీటిలో ప్రధానంగా 5 లక్షల 53 వేల 882 ఎకరాల భూమిని గుర్తించగా, వీటిలో 5 లక్షల 17 వేల 49 ఎకరాల భూమిని ఎలాంటి వివాదాలు లేనిదిగాను నమోదైంది. ఇంకాను 36 వేల 833 ఎకరాల భూమికి సంబంధించిన వివరాలు సరిలేనివిగా గుర్తించారు. జిల్లాలో మొత్తం వ్యవ సాయ భూమి 3 లక్షల 57 వేల 903 ఎకరాలుగా నమోదైంది. 17వేల 847 ఎకరాలు వ్యవసాయేతర పట్టా భూములున్నాయి. 30 వేల 752 ఎకరాలు ప్రభుత్వ భూములను గుర్తించారు. 36 వేల 808 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములు నమోదయ్యాయి.అటవీ శాఖకు చెందిన 23వేల 396 ఎకరాల భూమి, దేవదాయ శాఖ 4415 ఎకరాలు, వక్ఫ్‌కు సంబంధించి 661 ఎకరాలు సర్వేలో నమోదైంది. కోర్టు కేసుల్లో 3644 ఎకరాలు, రెవెన్యూ కోర్టు కేసుల్లో 786 ఎకరాలు, అటవీశాఖ వివాదాల్లో 2305 ఎకరాలు, అసైన్డ్ భూముల వివాదాలు 1341 ఎకరాలు, సాదాబైనామా సమస్యలతో 211 ఎకరాలు, సరిహద్దు తగాదాలు, సర్వే వివాదాలు, కుటుంబ వివాదాల్లో 4129 ఎకరాలు, ఇనాం వివాదాలతో 1986 ఎకరాలు, భూమి తేడాలు 20719 ఎకరాలు, పట్టాదారుల మరణాలు, ఇతర వివాదాలకు సంబంధించి 1675 ఎకరాలు జిల్లా వ్యాప్తంగా నమోదయ్యాయి.

గ్రామ సభలు నిర్వహిస్తాం..



భూ ప్రక్షాళన పూర్తయ్యింది. వివరాలన్నిటిని సరిచేస్తూ ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ చేస్తున్నాం. ఇప్పటికే మండలంలో 6గ్రామాలు పూర్తయ్యాయి. గ్రామ కార్యదర్శులు, ఆపరేటర్ల ద్వారా కార్యాలయంలో వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నాం. గ్రామ పంచాయతీల్లో సరిచేసిన కొత్త వివరాల జాబితాలను ఏర్పాటు చేసి మరోసారి పరిశీలనకు అవకాశం కల్పిస్తాం. ప్రతి రెవెన్యూ గ్రామంలోను గ్రామ సభ నిర్వహిస్తాం.

-రాజేందర్ గౌడ్, తహసీల్దార్, వనపర్తి

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు
వేగవంతం చేయాలి

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ శ్వేతామహంతి



మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి, కలెక్టరేట్ : డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ శ్వేతా మహంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన చాంబర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, సీబీఎఫ్ నిధులు, పునరావాస కేంద్రాలలో చేపట్టిన పనుల పురోగతి, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం తదితర విషయాలపై సమీక్షించారు. పెద్దగూడెం, చెన్నారం, పెద్దమందడి, వనపర్తిలో ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ఈనెల 10వరకు టెండర్లు పిలవాల్సిన వాటికి టెండర్లు పిలవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న లేఅవుట్లు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై ప్రతివారం సమీక్షిస్తానన్నారు. క్రూషియల్ బ్యాలెన్సింగ్ నిధుల ద్వారా చేపట్టిన బాల భవన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. చిట్యాల బీసీ హాస్టల్ లోని మరుగుదొడ్ల నిర్మాణం, రంగాపూర్‌లో అంగన్‌వాడీ, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నాగరాల, కానాయపల్లి పునరావాస కేంద్రాలలో పనులు పూర్తి చేసి ఖర్చు వివరాలు బుక్ చేయాలన్నారు. అలాగే ఉపాధిహామీ కింద చేపట్టిన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పం చాయతీ ఈఈ నాగార్జునరెడ్డి, డిప్యూటీ ఈఈలు ఉన్నారు.



హాజరైన అధికారులు

సోలార్ బల్బుల పంపిణీ

పెద్దమందడి : మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో గురువారం సూర్య ప్రాజెక్టులో భాగంగా నవయూత్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సోలార్ బల్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవయూత్ ప్రాజెక్టు కమ్యూనిటీ ఆర్గనైజర్ సాయిశంకర్ మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని అందులో భాగంగా ఈ సోలార్ బల్బులను గ్రామస్తులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ బల్బులను ఉపయోగించుకోవడం వల్ల విద్యుత్ చార్జీలు తగ్గించుకోవచ్చన్నారు. గ్రామంలో 30 మందికి సోలార్ బల్బులను అందజేసినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలయ్య, సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేష్, గ్రామ అభివృద్ధి సభ్యులు గోపాల్, సురేష్, చంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, కృష్ణయ్య, నిరంజన్, ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు శేఖర్‌బాబు, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి తదితరులు ఉన్నారు.



దొడగుంటపల్లి గ్రామస్తులకు సోలార్ బల్బులను పంపిణీ చేస్తున్న దృశ్యం

లారీని ఢీ కొన్న కారు.. ఇద్దరి మృతి


మృతి చెందిన పూర్ణ చందర్‌రావు, మాధవరెడ్డి


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

రాజాపూర్: బాలానగర్ మండల కేంద్రం సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లాలోని కక్కులూరు, శంకర్‌రావుపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. బాలానగర్ ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కక్కులూరుకు చెందిన పూర్ణ చందర్‌రావు(61), శంకర్‌రావు పల్లికి చెందిన మాధవరెడ్డి (50) వ్యక్తిగత పని మీద మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వెలుతుండగా 44వ నెంబర్ జాతీయ రహదారిని అనుసరించి ఉన్న ఓ ప్రైవేటు కంపెనీకి సమీపం దగ్గర కారు ముందుర టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పింది. దీంతో కారు రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టి రొడ్డవతలి భాగంలో వెలుతున్న లారీని ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. ఈ క్రమంలోనే కారులో ప్రయణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనతో రోడ్డు పై వాహనాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలిగింది. బాలానగర్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని108 వాహనంలో మృతదేహాలను షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భూత్పూర్: మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో 2018సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు ఫెరోజ్‌ఖాన్ ఆవిష్కరించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానులు సినిమాలకే పరిమితం కాకుండా సమాజసేవకు అంకితం కావాలని కోరారు. సమాజంలో జరిగే కొన్ని సంఘటనలకు స్పందించాల్సిన అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు వెంకటేష్, భాస్కర్, శేఖర్, తిరుపతయ్య, జహంగీర్, నరేందర్, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సీహెచ్ పట్టివేత

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పెంట్లవెల్లి మండలం వేంకల్ గ్రామంలో విష్ణుగౌడ్ ఇంటిపై నాగర్‌కర్నూల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ పరమేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇంట్లో అక్రమంగా నిల్వ చేసుకున్న సీహెచ్‌ను స్వాధీనం చేసుకొని విష్ణుగౌడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు డీటీఎఫ్ సీఐ తెలిపారు. తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఆయన విలే కరులకు తెలిపారు. పట్టుబడిన వాటిని కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. సీహెచ్ కల్లును కల్తీ చేయడానికి విని యోగిస్తారని, కల్తీకల్లు తయారు చేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సబ్సిడీ గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు

- జేడీ దుర్గయ్య


గొర్రెలను పరిశీలిస్తున్న జేడీ దుర్గయ్య

మద్దూర్ : ప్రభుత్వం అందించిన గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దుర్గయ్య అన్నారు. గురువారం మద్దూర్ మండలంలోని కిషన్‌నగర్ గ్రామంలో గొల్ల కురుమలకు ప్రభుత్వం అందించిన గొర్రెలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్ధేశంతో గొర్రెలను అందించడం జరిగిందని తెలిపారు. ఎవరైన వాటిని విక్రయిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం పశువులకు వేస్తున్న గాలికుంట టీకాల రికార్డులను పరిశీలించారు. మద్దూర్ మండలంలో ఇప్పటి వరకు 600టీకాలు వేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో రాఘువేందర్‌గౌడ్, రాంచందర్, రమేష్, శోభన్‌నాయక్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో ప్రణాళికతో ముందుకెళ్లండి

- ప్రతి మొక్కను సంరక్షించేందుకు చర్యలు తీసుకోండి
- ఎంపీడీవోలతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ: మొక్కల పెంపకం మహా అద్భుత కార్యక్రమం, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా మండల ఎంపీడీవోలతో మాట్లాడారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఏ ఒక్క మొక్క ఎండిపోకుండా చూడాలని సూచించారు. మొక్కలు పెంచుతున్న వారికి నిబంధనల మేరకు ప్రతి నెల డబ్బులు చెల్లించాలని అన్నారు. మొక్కల పెంపకం సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యం జరుగకుండ ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పర్యవేక్షణ చేయాలన్నారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల ప్రక్రియను కూడ అధికారులు ప్రత్యేకంగా చూడాలని చెప్పారు. వర్షాలు సక్రమంగా సహకరించకపోవడంతో మొక్కలు లక్ష్యాన్ని చేరుకోలేదని, వస్తున్న వర్షకాలంలోనైనా పూర్తిస్థాయిలో మొక్కలు పెంచేందుకు అవసరమైన ప్రాంతాలను పర్యవేక్షణ చేయాలన్నారు. మొక్కలకు ట్రిగార్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ కృష్ణాఆదిత్య, డీఆర్‌వో వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

క్రికెట్‌లో యువకులు రాణించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి


యువకులకు క్రికెట్ కిట్లును అందజేస్తున్న నిరంజన్ రెడ్డి

అడ్డాకుల: మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలోని యువకులకు గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి క్రికెట్ కిట్టుతో పాటు రూ.30వేల చెక్కును అందజేశారు. ఈ నెల 10వ తేదీ నుంచి కన్మనూరులో నిరంజన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యువకులు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలతో పాటు అంతర్జాతీయ క్రీడ క్రికెట్‌లో యువకులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు వేణు, జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహరం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలి

- ప్రతి కుటుంబ ఆరోగ్యానికి దోహదపడాలి
- పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లాలో నాలుగు నెలల్లో 17వేల నిర్మాణాలు పూర్తి
- చెత్తబుట్టలను కేవలం చెత్తకోసమే వినియోగించాలి
- కలెక్టర్ శ్వేతామహంతి
- పెబ్బేరు పంచాయతీలో ఉచిత చెత్తబుట్టల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పెబ్బేరు రూరల్ : ప్రతి ఇంటికి కచ్చితంగా మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి లేకుండా ఇప్పటికీ బహిరంగ మలమూత్ర విసర్జనకు వెళుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. నాలుగు నెలలుగా జిల్లాలో 17 వేల మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డినే వాడాలని అన్ని రకాలుగా ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు గ్రామ పంచాయతీలో ఉచిత చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరై గ్రామస్తులకు బుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అక్కి సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత, కుటంబ పారిశుద్ధ్యానికే కాకుండా పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంట మరుగుదొడ్డి ఏర్పాటుకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహనందిస్తుందన్నారు. నిర్మాణం జరిగిన వెంటనే రూ.12 వేల నగదును అందిస్తుందని, బిల్లుల విషయంలో అనుమానాలొద్దని ఆమె వివరించారు. అలాగే, పెబ్బేరు గ్రామ పంచాయతీ వారు ఉచితంగా చెత్తబుట్టలను ఇవ్వడం, గ్రామాన్ని పారిశు ధ్ధంగా ఉంచడం పట్ల కలెక్టర్ పాలకవర్గాన్ని అభినందించారు. చెత్తబుట్టలను కేవలం చెత్తకోసమే వినియోగించాలని, ఇతర పనులకు వాడొద్దని హితవు చెప్పారు. చెత్తసేకరణ కార్యక్రమానికి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. డీపీవో వీరబుచ్చయ్య మాట్లాడుతూ చెత్తసేకరణకు ఉచితంగా బుట్టలు అందజేస్తున్న మొదటి పంచాయతీ జిల్లాలో పెబ్బేరేనని ప్రశంసించారు. కలెక్టర్ శ్వేతా మహంతి అంతకు ముందు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సిబ్బంది గదిని ప్రారంభించి, ఆవరణలో మొక్కలు నాటారు.



మహిళకు బొట్టుపెట్టి మొక్క అందజేస్తున్న కలెక్టరు శ్వేతామహంతి

రాంపురం ఇతరగ్రామాలకు ఆదర్శం కావాలి

-లబ్ధిదారుల ఇంటికెళ్లి బొట్టుపెట్టి మొక్కలు పంపిణీ చేసిన కలెక్టర్

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామం వందశాతం మార్కులు సాధించిందని, ఈ గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శం కావాలని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం సాధించిన సందర్భంగా గురువారం ఆమె రాంపురం గ్రామంలో పర్యటించారు. మరుగుదొడ్లు కట్టుకున్న లబ్ధి దారుల ఇళ్ల వద్దకెళ్లి మహిళలకు కుంకుమ బొట్టు పెట్టి గుర్తుగా ఇంటి ఆవరణలో పెంచుకోనేందుకు మామిడి మొక్కలను అందజేశారు. అసంపూర్తి మహిళాసంఘ భవనానికి లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన అభినందన సన్మానసభలో కలెక్టర్ మా ట్లాడారు. మరుగుదొడ్లు కట్టుకున్న ప్రతి కుటుంబం తప్పకుండా వాటిని వినియోగించుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి ఊతమివ్వాలని కోరారు. పెబ్బేరు మండలంలో రాంపురంతో పాటు జనుంపల్లి గ్రామం కూడా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిందని చెప్పారు. డీఆర్‌డీవో గణేష్ మాట్లాడుతూ నాలుగు నెలల్లో జి ల్లాలో 40 శాతం మరుగుదొడ్లు పూర్తిచేశామని, మరో నాలుగు నెలల్లో వందశాతం సాధిస్తామని తెలిపారు. రాం పురం బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా తయారు కావడానికి కృషి చేసిన సర్పంచ్ నాగేశ్వర మ్మ, ఎంపీటీసీ మన్యం, గ్రామ కార్యదర్శి వినేష్, సీనియర్ మేటీ బీసన్న లను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డీపీఆర్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సుజాత ఎంపీపీ పద్మావెంకటరమణ, తహసీల్దారు శ్రీనివాసులు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డీఈవో సుశీందర్‌రావు

బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు

- డీఈవో సుశీందర్‌రావు
- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

వనపర్తి విద్యావిభాగం : ప్రపంచంలో అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకోసం ఫ్రాన్స్ దేశానికి చెందిని లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని కనుగోని వారికి విజ్ఞానాన్ని, సాధికరతను జీవితానికి వెలుగులు నింపారని డీఈవో సుశీందర్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్‌ఎం గాయత్రి, డీఈవో సుశీందర్‌రావు, వికలాంగులు, స్త్రీ శిశు సంక్షేమ జిల్లా అధికారి వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1809 సంవత్సరంలో ఫ్రాన్స్ దేశంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ విద్యాభ్యాసం చేస్తూనే తండ్రి సైమన్ చేసే చెప్పులు కుట్టే పనిలో సహాయపడేవారన్నారు. చెప్పులు కుట్టే సూదితో ఒక కన్నుకు పొడుచుకుని అంధుడయ్యాడు. అప్పట్లో సరియైన వైద్యం లేక రెండో కన్నును కూడా కోల్పోవాల్సి వచ్చిందన్నారు. సాధారణ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తూ విద్యలో రాణించాడని తనకు కలిగిన కష్టాలను భవిష్యత్‌లోని అంధులకు కలుగవద్దని ప్రత్యేకమైన బ్రెయిలీ లిపిని కనుగొని నేడు ఎంతో మంది అంధులకు వెలుగులు నింపారని ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. చక్కని చదువుతో అంధత్వాన్ని నివారించవచ్చని, బాగా చదివి ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోసేపు, శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్, విజయ్‌కుమార్‌శర్మ, వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేపు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

వనపర్తి క్రీడలు : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జనవరి 6వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆప్టిమస్ ఫార్మా కంపెనీ, శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే వారికి అర్హత ఇంటర్మీడియట్, బీఎస్సీ(ఎంపీసీ), ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగాలలో సబ్జెక్టులకు సంబంధించిన రాత పరీక్ష డెమో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఇంటర్మీడియట్ సైన్స్‌కు 200 ఖాళీలు, బీఎస్సీ కెమిస్ట్రీలో ఖాళీలు 50, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో 50 పోస్టులు ఉన్నాయని ఆయన తెలిపారు. వివరాలకు 8142981158, 9000966599, 9000097895 నంబర్లను సంప్రదిం చాలన్నారు.

రాష్ట్రాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- యువతకు ప్రభుత్వం చేయూత
- జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తాం
- టీఆర్ఎస్‌లో చేరిన వనపర్తిటౌన్, జలిజపల్లి, జంగమాయపల్లి, చిట్యాల గ్రామాల యువకులు



టీఆర్ఎస్ పార్టీలో చేరిక యువకులకు పార్టీ కండువాలు వేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నమస్తే తెలంగాణ : పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిరంజన్‌రెడ్డి నివాసంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు శశివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం, మండలంలోని చిట్యాల, పెద్దమందడి మండలం జంగమాయపల్లి, బలిజపల్లి గ్రామాలకు చెందిన చంద్రశేఖర్, జనార్ధన్, సురేష్, బాను, కిట్టు, గణేష్, రవితో పాటు 60మంది యువకులు వివిధ పార్టీల నుంచి నిరంజన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని నిరంజన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తుందని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గడిచిన రెండేళ్లలో సాగునీటి కల్పనతోపాటు, ఇతర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ముున్ముందు వనపర్తి జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. అన్నివర్గాల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై ప్రతి ఒక్కరూ పార్టీలోకి చేరుతున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ సరఫరాతో కరెంట్ సమస్య తీరిపోయిందన్నారు. వచ్చే వానాకాలం నాటికి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందేలా చూస్తామన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి అమలుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, కౌన్సిలర్లు గట్టు యాదవ్, వాకిటీశ్రీధర్, నారాయణ నాయక్, యోగానంద రెడ్డి తదితరులు ఉన్నారు.